క్లుప్తంగా

వెంకటేశ్వరరావు, నాగిరెడ్డిల సంస్మరణ సభ



మాట్లాడుతున్న పడిగె ఎర్రయ్య

చివ్వెంల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు (డీవీ), తరిమెల నాగిరెడ్డి (టీఎన్)ల పాత్ర చిరస్మరణీయమని గ్రామీ ణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ఎర్రయ్య అన్నారు. శుక్రవారం డీవీ, టీఎన్‌ల వర్ధంతి సందర్భంగా అక్కల దేవిగూడెం గ్రామ శివారులో వారి స్థూపాల వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. డీవీ, టీఎన్‌ల విప్లవ బాటలో యువ కార్యకర్తలు ముందు నడుస్తూ పోరాటాలు, ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్, పోలబోయిన ముత్తయ్య, సురేందర్, కోణకంచి వీరభద్ర య్య, పాలకూరి యల్లయ్య, కల్తి లెనిన్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి శివాలయాల్లో ప్రత్యేక పూజలు

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట పట్టణ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో శుక్రవారం కుమార షష్ఠి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్రుడికి పంచామృతాలతో, సర్ప సూక్త మంత్రంతో అర్చకులు అభిషేకం చేశారు. భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



చెత్తాచెదారం తొలగిస్తున్న పోలీస్ సిబ్బంది

సూర్యాపేట రూరల్ : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని రూరల్ ఎస్‌ఐ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చెత్తాచెదారం తొలగింపు పనులు నిర్వహించారు. గుబురుగా ఉన్న చెట్ల పొదలు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రహీముద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు బాబు, సుదర్శన్, కానిస్టేబుల్ శోభన్‌బాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, సతీష్, ఉపేందర్‌రావు, సిబ్బంది, అంజయ్య, వెంకట్‌రెడ్డి, మురళీ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ లాజర్

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ లాజర్ కోరారు. శుక్రవారం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. నర్సరీల లోని మొక్కలను ప్రజలకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి ఉన్నారు.

టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి ఎన్నిక

పెన్‌పహాడ్ : టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నకిరేకంటి రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రాంబాబుకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి రవీందర్, ఒగ్గు వెంకన్న, సైదులు, లచ్చయ్య, రాంబాబు, సతీష్, రాజు, ప్రభాకర్, లోకేష్, అఖిల్, సిద్ధు, శ్రవణ్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభం

కోదాడరూరల్ : కోదాడలో నిర్మిస్తున్న కోర్టు భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్ అన్నారు. కోదాడ పట్టణంలో రూ.25 కోట్లతో నూతనంగా చేపట్టిన కోర్టు భవన సముదాయ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నూతన కోర్టు భవన నిర్మాణంతో న్యాయవాదులకు, కక్షిదారులకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాంరెడ్డి, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎలకా సుధాకర్‌రెడ్డి, దేవబత్తిని నాగార్జునరావు, కేఎల్ఎన్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మేకల వెంకట్రావ్, బొబ్బా కోటిరెడ్డి, నాగేశ్వరరావు ఉన్నారు.

పప్పుదినుసుల సాగుపై అనాసక్తి

- సూర్యాపేట మండలంలో తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా ఫలితం శూన్యం
- వరిసాగుకే మొగ్గు చూపుతున్న రైతులు



సూర్యాపేట రూరల్: పప్పుదినుసుల సాగుపై ఏటా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నా ఆ పంటల సాగు విస్తీర్ణం మాత్రం పెరగడం లేదు. ఈ సంవత్సరం వానాకాలం ఆరంభం నుంచే రైతులు పప్పుదినుసుల సాగుకు ఆసక్తి చూపలేదు. గతేడాది కందులకు బహిరంగ మార్కెట్‌లో ధర తగ్గడంతో రైతులు కందిసాగును చాలావరకు ఆపేశారు. మూసీ రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటల్లోకి నీరు రావడం, భూగర్భజలాలు పెరగడంతో వరిసాగుకే మొగ్గు చూపుతున్నారు.

పెరుగుతున్న ధరలు..

మెట్ట ప్రాంతాల్లో ఒకప్పుడు రైతులు కొంతమేర పప్పుదినుసుల (అపరాలు)సాగు చేసేవారు. కానీ ప్రస్తుతం వాణిజ్య పంట పత్తితో పాటు వరి సాగుచేస్తున్నారు. దీంతో కంది, పెసర, శనగ వంటి పప్పుదినుసుల సాగు తగ్గుతోంది. ఫలితంగా దిగుబడి తగ్గి పప్పుదినుసుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గతంలో రైతులు వానాకాలంలో సాగు చేసే పెసర పంటను రెండు విధాలుగా వినియోగించేవారు. వరిసాగు చేసే నెలల్లో పెసర పంట పండించేవారు. పంట చేతికందే సమయానికి విరివిగా వర్షాలు కురిసేవి. రైతులు పెసరకాయలు కోసిన తర్వాత అదే చేనును వరి సాగుకు కలియదున్నేవారు. దీంతో పెసర చేను పొలంలోనే మురగడంతో సేంద్రియ ఎరువుగా ఉపయోగపడేది. కంది, శనగ చేలు రెండు విధాలుగా ఉపయోగపడేవి. పంట చేతికందిన తర్వాత కందిచేను, శనగ పొట్టు పశువుల దాణాగా ఉపయోగపడేవి. కానీ ప్రస్తుతం పప్పుదినుసుల పంట సాగు తగ్గుతోంది.

ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా..

పప్పుదినుసుల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నా, మద్దతు ధర పెంచుతున్నా రైతులు ఆసక్తి చూపడం లేదు. సూర్యాపేట మండలంలో ప్రతి సంవత్సరం పప్పుదినుసుల సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. వ్యవసాయ శాఖ అధికారుల సమచారం ప్రకారం.. 2023 వానాకాలంలో పెసర 60 ఎకరాల్లో, కంది 560 ఎకరాల్లో , శనగ 46 ఎకరాల్లో సాగు చేశారు. 2024 వానాకాలంలో 43 ఎకరాల్లో పెసర, 321 ఎకరాల్లో కంది, 21 ఎకరాల్లో శనగ పంటలు సాగు చేశారు.

అవగాహన కల్పిస్తున్నాం



ఆరుతడి పంటలతోపాటు పప్పు దినుసుల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నాం. దిగుబడి, మద్దతు ధరలు వివరిస్తున్నాం. పప్పుదినుసులు, ఆరుతడి పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు తక్కువగా ఉంటాయి. దిగుబడి ఎక్కువగా వస్తుంది.

– దినకర్, వ్యవసాయ శాఖ అధికారి, సూర్యాపేట

వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరి



సూర్యాపేటటౌన్ : నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తున్న ఎస్ఐ సాయిరాం



తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలను చూపుతున్న ఎస్ఐ ఏడుకొండలు

సూర్యాపేటటౌన్ : వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై నడిపితే చర్యలు తప్పవని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో సుమారు 70 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పేర్కొన్నారు.

తుంగతుర్తి : నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఐ ఏడుకొండలు హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నంబర్ ప్లేట్లు లేని ఐదు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. లైసెన్సులు, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి ఫైన్ విధించామని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు లైసెన్సు పొంది ఉండాలని, లేని పక్షంలో ఫైన్ విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రామ్‌రాజ్ అంటే నాణ్యమైన బ్రాండ్



రామరాజ్ దుస్తుల షాపును ప్రారంభిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



షాపింగ్ చేస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : రామరాజ్ కాటన్ దుస్తులు నాణ్యమైన బ్రాండ్ అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ కాటన్ దుస్తుల షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తనకు రామరాజ్ షాపుతో మంచి అనుబంధం ఉందన్నారు. నూతనంగా రామరాజ్ దుస్తుల షాపును ఏర్పాటు చేసిన యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, చకిలం రాజేశ్వర్‌రావు, కొండపల్లి దిలీప్‌రెడ్డి, వేములకొండ పద్మ, జహీర్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, బైరు శైలేందర్, అభినయ్, అంజద్ అలీ, పొలగాని బాలుగౌడ్, నరేందర్‌నాయుడు, నాగుల వాసు, షోరూం సిబ్బంది మంగేష్, వెంకటేష్, కన్నన్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

మద్దిరాల : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధునాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని అమ్మినా, కొనుగోలు చేసినా చట్ట పరంగా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. రహదారుల వెంట ఇష్టమొచ్చినట్లు వాహనాలను పార్కింగ్ చేస్తే కేసు నమోదు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లికి చెందిన కుంకుడుపాల రవీందర్–రేణుకల కుమార్తె హిమబిందు ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. హిమబిందు ఇమాంపేటలోని గురుకుల పాఠశాలలో చదువుకొని 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 10జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా పలువురు హిమబిందును అభినందించారు.

సామేల్‌కు దళితుల మద్దతు

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు దళిత సామాజికవర్గం పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు చెప్పారు. శుక్రవారం అర్వపల్లిలో టీఎస్‌వైఏ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సామేల్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌వైఏ జిల్లా అధ్యక్షుడు ఆకారపు శ్రీనివాస్, నాయకులు దేవరకొండ మస్తాన్, నర్సింహ, జాని, శంకర్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



తిరుమలగిరి : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు పంపిణీ చేసిన ప్లేట్లతో విద్యార్థులు

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శుక్రవారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల వెంకటేశ్వర్లు, ఎండీ.తసీఫ్‌అలీ, ఎస్.స్వర్ణలత, ఝాన్సీరాణి, ఆర్.యాదగిరి, ఎండీ.మున్వర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రేఖ చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ కోరారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమయ్య, ఉపాధ్యాయులు డి.యల్లయ్య, దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్ లింగంపల్లి రేణుక పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లల కు ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తుందని ఎంఈఓ బాలునాయక్ చెప్పారు. అడివెంల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందరికీ పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే పాఠశాల నుంచి బదిలీ అయిన హెచ్ఎం కరుణాకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం కాంప్లెక్స్ హెచ్ఎం కుంభం ప్రభాకర్, నూతన హెచ్ఎం లింగంపల్లి యాదమ్మ, ఎస్. కరుణ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్ఎం, ఫౌండేషన్ డైరెక్టర్



అర్వపల్లి : అడివెంల పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

తుంగతుర్తి : పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు.విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న సమయంలో భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని.. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని అన్నారు. అనంతరం పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కలమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటల ఆక్రమణను ఉపేక్షించం



ఊర చెరువును పరిశీలిస్తున్న అధికారులు

నూతనకల్ : గ్రామాల్లో చెరువులు, కుంటలు, పంట కాల్వల ఆక్రమణను ఉపేక్షించేది లేదని ఇరిగేషన్ డీఈ హరికృష్ణ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు చిల్పకుంట్ల గ్రామ శివారులోని ఊర చెరువు, అయ్యవారికుంటతోపాటు పంట కాల్వలను ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉండాల్సిన విస్తీర్ణంలో చెరువులు, కుంటలు ఉండాలని అన్నారు. ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఎల్లప్పుడూ గుర్తింపు



నాగారం : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈఓ, ఉపాధ్యాయులు

నాగారం : అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. మండల పరిధిలోని పసునూర్ ప్రాథమిక పాఠశాలలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు కైరంకొండ రమేష్, చందా సైదులుకు శుక్రవారం పీఆర్‌టీయూ సంఘం నాయకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లినా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పీఆర్‌టీయూ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, ఎంఈఓ బి.బాలునాయక్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, హెచ్ఎం బింగి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెలుగు వెంకన్న, సత్యనారాయణ, పీఆర్‌టీయూ నాయకులు ఎల్లయ్య, సైదులు, రాములు, అశోక్‌రెడ్డి, టీపీటీయూ జిల్లా అధ్యక్షుడు భూపతి శ్రీనివాస్, గుండెటి లక్ష్మణ్‌రావు, రాములు, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పెన్‌పహాడ్ : పొట్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల, తంగెళ్లగూడెం ప్రాథమిక పాఠశాల, పెద్ద సీతారాం తండా ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వెళ్లిన మామిడి వెంకటయ్య, బదిలీపై వెళ్లిన చిత్రం నగేష్, నెల్లుట్ల శారద, సంపతి సైదులు, బ్రహ్మాచారిని శుక్రవారం ఆయా పాఠశాలల్లో ఘనంగా సన్మానించారు. పెద్ద సీతారాంతండాలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి పాల్గొని మాట్లాడారు. పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమొంటోలతో సన్మానించారు. ఆయా పాఠశాలల్లో జరిగిన సన్మాన కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు రేణుకాదేవి, మేకల రాజశేఖర్, సంధ్యాల వినోద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చల్లా పద్మ, నాగయ్య, రామినేని కృష్ణయ్య, సీతరాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

అర్వపల్లి : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు డి.యల్లయ్య అన్నారు. అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వై. వెంకటేశ్వరరావు, డి.బాలాజీలను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.యాకలక్ష్మి, ఉపాధ్యాయులు కుంభం రేణుక, భూపతి స్వరూపరాణి, ఎస్.శైలజ, కవిత, బింగి ఏడుకొండలు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : పొట్లపహాడ్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు



అర్వపల్లి : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన హెచ్ఎం, విద్యార్థులు

మానవుడి మనుగడకు చెట్లు జీవనాధారం



సూర్యాపేట : మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ, తదితరులు



తిరుమలగిరిలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సామేల్, తదితరులు

సూర్యాపేట : మానవుని మనుగడకు చెట్లు జీవనాధారం అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్టాఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ఎదుట మొక్కలు నాటి వాటిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కోఆప్షన్ మెంబర్ వెంపటి సురేష్, ఈఈ జీడీకే ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సీహెచ్ శివప్రసాద్, ఎఫ్ఆర్ఓ వసుంధర, ఎస్ఎం శ్వేత, సీఓ సువర్ణ, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా మొక్కలు నాటాలి

తిరుమలగిరి : ప్రజలంతా ఒక ఉద్యమంలా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం చేపట్టిందని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చెట్లు పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అన్నారు. చెట్లుంటేనే అధిక వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, వైస్ చైర్మన్ కేఓడి సరళాయాదవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు వై.నరేష్, బత్తుల శ్రీను, జితేందర్, ప్రియలతారాము గౌడ్, సరిత, శ్రీలత, రేణుక, నాయకులు మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, రాపాక సోమేష్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న మండల ప్రత్యేక అధికారి

మొక్కలు నాటి సంరక్షించాలి

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్ : గ్రామాల అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ప్రత్యేకాధికారి హోదాలో అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మొక్కలను నాటి పరిరక్షించాలని సూచించారు. ఇంటి పన్ను చెల్లించే విధంగా ఇళ్ల యజమానులను ప్రోత్సహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి

అర్వపల్లి : ఎస్సీ కార్పొరేషన్ నిధులతో దళితులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందనున్నారని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన నగరిగారి ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా నియమితులు కావడంతో శుక్రవారం అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే సన్మాన కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, శిగ నసీర్‌గౌడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని డీఈఓ అశోక్ అన్నారు. శుక్రవారం అడివెంల, ఉయ్యాలవాడ ప్రాథమిక పాఠశాలలను తనిఖీచేశారు. పుస్తకాలు, యూనిఫాం పంపిణీ, రిజిస్టర్లను పరిశీలించారు. అడివెంల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కరుణాకర్ చివ్వెంల మండలం రాంకోటితండాకు బదిలీ అయిన సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని కరుణాకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఎల్. యాదమ్మ, లింగారెడ్డి, ఉపాధ్యాయులు అపరాజిత్‌రెడ్డి, కరుణ, అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, సరోజ గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ అశోక్